జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 13-7-2025
పేజీలు : 6



- అవినీతి అక్రమాలకు నిలయంగా మారుతున్న రైస్ మిల్లులు
- యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్న చర్యలేవి?
- అధికారుల కనసన్నల్లో నే సీఎంఆర్ మాయాజాలం
- తూతూ మంత్రంగా తనిఖీలు.
- భారీగా ముడుపులు ముట్టుతున్నాయన్న ఆరోపణలు.
- పర్యవేక్షణ లోపం. ప్రభుత్వానికి శాపం



# రైస్ మిల్లులలో అంతు చిక్కని సీఎంఆర్ ధాన్యం లెక్కలు

సుల్తానాబాద్, జులై12(ప్రజా జ్యోతి):

రైస్ మిల్లులకు నిలయంగా మారిన సుల్తానాబాద్ లో సీఎంఆర్ దాన్యం కుంభకోణాలు భారీ ఎత్తున జరుగుతున్నట్లు గురువారం జరిగిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్,తనిఖీల్లో బయల్పడడంతో కోట్ల రూపాయల ధాన్యం పక్కదారి పడుతుందన్న విమర్శలు జోరందుకున్నాయి. ప్రభుత్వం రైస్ మిల్లులకు కేటాయించిన దాన్యం,తిరిగి అప్పగించడంలో రైస్ మిల్లర్లు కక్కుర్తి పడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, కోట్లాది రూపాయలు అక్రమంగా ధనార్జన ధ్యేయంగా రైస్ మిల్ వ్యాపారులు, సంబంధిత అధికారులకు భారీగానే ముడుపులు ముడుపుతున్నా యన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇంత జరిగినా సంబంధిత అధికారులు తూ తూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ కాలం వెళ్ళదిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. దీంతో సీఎంఆర్ దాన్యం ఇతర ప్రాంతాలకు తరలిస్తూ రైస్ మిల్లర్లు కోట్లాది రూపాయలను అక్రమంగా సంపాదిస్తూ, తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నాయి అనడంలో ఆశ్చర్యం లేదు. సుల్తానాబాద్ మండల గ్రామాల శివారు ప్రాంతాలలో దాదాపు నూట ఇరవై రైసు మిల్లులు ఉన్నాయి. అన్ని మిల్లులకు సీఎంఆర్ ధాన్యం కేటాయించడంతో, రైస్ మిల్లుల వ్యాపారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. గురు శుక్రవారాల్లో మండలంలోని కాట్నపల్లి శివారు లోని సాయి మహాలక్ష్మి రైస్ మిల్లుతోపాటు సౌభాగ్య లక్ష్మి రైస్ మిల్లులపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఓఎస్డి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలోని అధికారులు పక్కా సమాచారం మేరకు పక్క దారి పట్టుతున్న ఐదు లారీల అక్రమ ధాన్యాన్ని పట్టుకొని సంచలనం సృష్టించారు.

మిగతా 4లో...



# అభివృద్ధి చూసి ఓర్వలేకే కుట్రలు

- ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్
- తిట్లతో పబ్బం గడుపుతున్న కోరుట్ల ఎమ్మెల్యే - దమ్ముంటే చర్చకు రండి అని సవాల్ విసిరిన జువ్వాడి

వివరాలు 6లో...



# నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా..

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

వివరాలు 6లో...

# చోరీ కేసులో యువకుడి అరెస్ట్

**చొప్పదండి, జూలై 12(ప్రజా జ్యోతి):**
ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ చెడు వ్యసనాలకు లోనైచొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన కొలిపాక మధు కుమార్ అనే యువకుడు దొంగతనానికి పాల్పడినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. రాగంపేట గ్రామంలోని కొమురయ్య ఇంటిలో జూలై 8వ తేదీన పట్టపగలు ఇంటిలో ఎవరు లేని సమయంలో లోపలికి ప్రవేశించి తాళం వేసి ఉన్న బీరువాను పగలగొట్టిఅందులో దాచి ఉంచిన ఒక తులం బంగారం, 22 వేల రూపాయల నగదు దొంగిలించాడు. అదే రోజు ఫిర్యాదు తీసుకున్న తాము సిబ్బంది తో దర్యాప్తు నిర్వహించి శనివారం ఆ వ్యక్తిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన యువకుడి నుండి బంగారం, డబ్బులు రికవరీ చేసి న్యాయ స్థానం నందు హాజరు పరచినట్లు వివరించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ యువత మంచి ఆలోచన సరళి పెంపొందించుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని




అన్నారు. గ్రామాలలో,ప్రధానమైనటువంటి కూడలిలో గ్రామ ప్రజలు, ఇతర సంఘాల సహకారంతో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేసు దర్యాప్తులో పాల్గొని నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ నరేష్ రెడ్డి, ఏ ఎస్ ఐ సమ్మయ్య, సిబ్బంది అనిల్ కుమార్, బి శ్రీధర్, ఎండి ఖలీఫాలను లనుఅభినందించారు.

# పేద కుటుంబాలకు ఉచిత ఆపరేషన్లు

**డాక్టర్లకే ఆదర్శంగా నిలుస్తున్న డా.సుజాత.**

**అభినందించిన హుజురాబాద్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగిశెట్టి దానియాల్**

**హుజురాబాద్, జూలై 12(ప్రజా జ్యోతి):**
పేదలకు ఉచిత ఆపరేషన్ చేయడం అభినందనీయమని ఆల్ పైటీ పాస్టర్స్ హుజురాబాద్ నియోజకవర్గం పాస్టర్స్ అధ్యక్షుడు పాస్టర్ నాగిశెట్టి దానియేల్ అన్నారు. శనివారం హుజరాబాద్ లోని సూపర్ బజార్ లో గల డాక్టర్ సుజాత హాస్పిటల్ లో ఆల్ పైటీ పాస్టర్స్ హుజురాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్య వృత్తిలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పేదలకు ఉచిత వైద్యం అందించడంతో చాలామంది నిరుపేదలకు సహాయం అవుతుందని అన్నారు. పేదలంతా



ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదల కోసం వైద్యురాలు సుజాత అందిస్తున్న తీరు హర్షనీయమన్నారు. వైద్యురాలు సుజాతను మరి కొంతమంది వైద్యులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి నిర్వాహకుడు గుజ్జుల మధుకర్ రెడ్డి, పాస్టర్లు పాస్టర్ వరికిల్ల ప్రసాద్, హుజురాబాద్ పాస్టర్స్ మండల ప్రెసిడెంట్ పాస్టర్ డి డేవిడ్ రాజు, ఉపాధ్యక్షులు పాస్టర్ చల్లూరి ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ సారంగ పాణి , కోశాధికారి పాస్టర్ కె జోసెఫ్, కె ఎల్ దానియల్ పి ఆంధ్రయ ఎం అజయ్ పాస్టర్ ఆసుపత్రి సిబ్బంది దివ్య, కిరణ్, సంతోష్, తిరుపతి, కృష్ణమూర్తి, సదానందం పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్న కాంగ్రెస్

**ముత్తారం మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు..పోతి పెద్ది కిషన్ రెడ్డి**

**ముత్తారం జూలై ,12 (ప్రజాజ్యోతి)**
మంథని నియోజకవర్గం లో బి. అర్ ఎస్ నాయకుల పై కాంగ్రెస్ నాయకులు కక్ష పూరితంగా కేసులు పెట్టిస్తున్నారని ముత్తారం బి అర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతు ఇద్దరు ప్రేమికుల పెళ్లి విషయంలో రామగిరి పెద్దపల్లి ఎస్ ఐ లు అమ్మాయి మేడలో ఉన్న తాళిని పోలీస్ స్టేషన్ లో లాగి పడేయడం ఎంతవరకు సమజసం అని ప్రశ్నించారు. ఇద్దరు మేజర్లు ప్రేమించి వివహం చేసుకుంటే పోలీస్ లకు వచ్చే నష్టమేంటని అట్టి విషయం లో పూదరి సత్యనారాయణ ను అరెస్ట్ చేయడం వేనుక మంత్రి కుట్రలో బాగమేనని ఆరోపించారు మంత్రి శ్రీదర్ బాబు మేనిపేస్టో కమిటి చైర్మేన్ గా ఆరు గ్యారంటీలు హమీలు ప్రకటించి వాటిని అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్టించడానికి బి అర్ ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని తెలిపారు. గాంధీజీ కలలను కాంగ్రేస్ ప్రబుత్వం కాలురాస్తుందని అని తెలిపారు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నేలలు అయినప్పటికి స్థానిక ఎన్నికలు నిర్వయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గ్రామాలలో అబివృద్ది కుంటుపడి ప్రజలు ఇబ్బం దులు పడుతున్న విషయాన్ని గమ నించకుండా ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టే పనిగా ఎంచుకున్నారని తెలిపారు కాంగ్రెస్అదికారం లోకి వచ్చినా రోజు నుండి మాజీ సి యం కేసిఅర్ మాజీ మంత్రి కేటిఅర్ లను తిట్టడమే పనిగా పెట్టుకుని అబివృద్ధీ ని మరిచారని ఆరోపించారు. బీ అర్ ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పేట్టడం మానుకోని ఇచ్చినా హమీలను గ్యారంటీలను ప్రజలు గమనిస్తున్నారాన్నరు. హామీ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయలేక పోతే రాబోయే రోజులలో ప్రజలే తగినా గుణ పాటం చేప్తరని మాజీ యంపిపిలు అత్తే చంద్రమౌళి జక్కుల ముత్తయ్య మాజీ సింగల్ విండో చైర్మేన్ గుజ్జుల రాజీరేడ్డి మాజీ వైస్ యంపిపి సుదాటి రవిందర్ రావు లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## స్వగ్రామంపై మమకారంతో
# ఫ్రీజర్ (శవపేటిక) అందజేత

**మాజీ జెడ్పీటీసి చెన్నమనేని శ్రీ కుమార్**



**కోనరావుపేట: జూలై.12(ప్రజాజ్యోతి)**
నాగారం స్వగ్రామంపై మమకారంతో మాజీ జెడ్పీటీసి చెన్నమనేని శ్రీ కుమార్ లక్ష రూపాయల విలువగల శవపేటిక (ఫ్రీజర్ బాక్స్) ను తన తల్లి చెన్నమనేని పద్మావతి వదిన చెన్నమనేని రమాదేవి జ్ఞాపకార్థంగా నాగారం గ్రామంలో కుల సంఘాల పెద్దమనుషుల సమక్షంలో ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారు ఈ సందర్భంగా శ్రీకుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మృతి చెందిన ఫ్రీజర్ బాక్స్ ఉపయోగ పడుతుందని తెలిపారు భవిష్యత్తులో కూడా మరింత సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు అలాగే చుట్టుప్రక్కల గల గ్రామాల వారు ఫ్రీజర్ బాక్స్ ను వినియోగించుకోవాలని తెలిపారు ఫ్రీజర్ బాక్స్ ను అందజేసిన శ్రీ కుమార్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఇందులో గ్రామ కార్యదర్శి కుల సంఘాల పెద్దమనుషులు ఉన్నారు.

# పుట్ట మధు వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల.తిరుపతి యాదవ్**




**రామగిరి, జూలై 12 (ప్రజాజ్యోతి) :**
మంత్రి శ్రీధర్ బాబు పై బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకార్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ.బాపన్న ఆధ్వర్యంలో శనివారం రామగిరిలోని శ్రీపాద ఐఎన్టీయూసి భవన్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేక, రాజకీయంగా ఉనికిని కాపాడుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన పుట్ట మధు మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు పేరు లేకుండా పబ్లిసిటీ రావడం లేదన్నారు. నాగేపల్లి ఘటనను మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మీద నెట్టే ప్రయత్నం తగదని, అలాంటి పనులు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌లాంటి పదవులు చేపట్టిన వ్యక్తిగా పుట్ట.మధు బాధ్యతగా మాట్లాడి ఉండాల్సిందని, కానీ ఆయన విమర్శలు వ్యక్తిగత స్థాయిలోకి వెళ్లిపోయి ప్రజల కోసం పనిచేస్తున్న మంత్రిపై అసత్యపు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇకపై అలాంటి అసత్య ప్రచారం చేస్తే సమాధానం కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తోట.చంద్రయ్య, తీగల.సమ్మయ్య, కండె పోషం, కాటం.సత్యం, బీవీ.స్వామి గౌడ్, గంట.వెంకట రమణారెడ్డి, తులసిరాం గౌడ్, ఆరెల్లి.కొమురయ్య గౌడ్, భవాని సదానందం, అట్టే.తిరుపతి రెడ్డి, ఓడేటి.చంద్రశేఖర్ రెడ్డి, బంకు.మల్లేష్ గౌడ్, మొగిలి. నరేష్ , ఆర్టిస్ట్ మోహన్, అవినాష్ గౌడ్ లతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరుతో బిసిలకు మోసం

**- ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ఆర్డినెన్స్ డ్రామా - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని , జులై 12 (ప్రజాజ్యోతి)**
రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బిసిలను మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల మనోభావాలు దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తుందని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం ఆర్డినెన్సు తీసుకురావడంపై పలు అనుమానాలు కలుగుతున్నా యని,ద్రోహంతో కూడిన కుట్ర కనిపిస్తున్నదని మండిపడ్డారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీల ఓట్లు కొల్లగొట్టేందుకే రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఎద్దేవా చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని వెల్లడించి, 20 నెలలు కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి,రాష్ట్రపతి ఆమోదానికి పంపిందని,ఇప్పుడు కొత్తగా ఆర్డినెన్స్ పేరుతో మరో మోసానికి తెరలేపిందని ఆరోపించారు.గతంలో మహారాష్ట్ర, బీహార్,మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ పెంచాలని చూస్తే కోర్టులు కొట్టివేసిన విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం, జాతీయస్థాయిలో ప్రతిపక్ష హోదా ఉన్నప్పటికీ బీసీ బిల్లు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసు కురాలేదని విమర్శించారు.అన్నీ తెలిసి కూడా బీసీలకు ద్రోహంచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఖండిస్తున్నామ న్నారు.42శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే కాంగ్రెస్ సర్కారు




ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లులను గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపారని, ప్రస్తుతం అది కేంద్రం వద్ద ఉన్నదని,ఈ నేపథ్యంలో ఇప్పుడు దానిని కాదని,ఆర్డినెన్స్ తీసుకురావడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.గతంలో మహారాష్ట్ర, తమిళనాడు,బీహార్ రాష్ట్రాల్లో కూడా ఇలాగే జీవో జారీ చేస్తే కోర్టుల్లో నిలబడలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన చెల్లదని కేంద్రప్రభుత్వం కూడా ప్రకటించిందని,ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.విలేఖరుల ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి,కల్వచర్ల కృష్ణవేణి,బాదే అంజలి,గాదం విజయ,పిల్లి రమేష్ జిట్టవేన ప్రశాంత్,గుంపుల లక్ష్మీ,నూతి తిరుపతి,బుర్ర వెంకటేష్,కొడి రామకృష్ణ సత్యప్రసాద్,నీరటి శ్రీనివాస్,తోకల రమేష్,సట్టు శ్రీనివాస్ కుమార్ నాయక్,ముక్కెర మొగిలి,గుర్రం పద్మ గౌడ్,సారయ్య నాయక్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆల్ ఇండియా చెస్ పోటీలు ప్రారంభం...

**600 మందికి పైగా క్రీడాకారులు హాజరు**

**పోటీలను ప్రారంభించిన డివైఎస్ఓ, ఒలంపిక్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు**

**తొలిరోజు ముగిసిన నాలుగు రౌండ్ల పోటీలు**



**కరీంనగర్ బ్యూరో,జూలై 12, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో డెమొక్రటిక్ చెస్ ఫెడరేషన్ సహకారంతో కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ లో శనివారం 3వ ఆల్ ఇండియా జూనియర్, ఓపెన్ చెస్ చాంపియన్షిప్ 2025 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 600 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. హాజరైన క్రీడాకారులకు స్విస్ లీగ్ పద్ధతిలో 8 రౌండ్ల వరకు పోటీలను నిర్వాహకులు ఏర్పాటు చేయగా తొలి రోజున నాలుగు రౌండ్ల వరకు పోటీలను నిర్వహించారు. అంతకుముందు ఈ పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగం లక్ష్మణ్ , తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రద్యులను చేసి తొలి ఎత్తును వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ అంటేనే క్రీడా పోటీల నిర్వహణకు, క్రీడాకారులకు నిలయం అని అన్నారు. జాతీయస్థాయి చెస్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందని పోటీలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. చదరంగం క్రీడ విద్యార్థుల మెదస్సుకు పదను పెడుతుందన్నారు. చెస్ లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారు అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులందరూ విశ్వనాథన్ ఆనంద్, గుకేష్, ప్రజ్ఞానంద్, అర్జున్ ఎరగేసి, కోనేరు హంపి లాంటి మహోన్నత వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు. పోటీల నిర్వాహకులు జీనియస్ అకాడమీ డైరెక్టర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ అందరి సహకారంతో కరీంనగర్ లో మూడవసారి ఆల్ ఇండియా స్థాయిలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెస్ క్రీడకు క్రేజీ తెచ్చేందుకే ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సుమారు లక్ష రూపాయల పైగా నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, కోఆర్డినేటర్ సృజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ బొల్లం సంపత్, ఉష టేబుల్ టెన్నిస్ క్రీడా సంఘాల కార్యదర్శులు భార విద్యాసాగర్, దారం గౌతమ్ రెడ్డి, జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ లతోపాటు నూనె సాయి కృష్ణ, తాటిపల్లి సతీష్ బాబు, క్రీడాకారులు, తల్లిదండ్రులు , పీ ఈ టీ లు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట జ్యూవెలర్ షాప్‌లో దొంగతనం




**జమ్మికుంట, జూలై12( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలోని ధనల కొండయ్య కాంప్లెక్స్ లో శుక్రవారం అర్థరాత్రి దొంగలు బ్రాండ్ కళ్యాణి జ్యూవెలర్స్ షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. హన్మకొండ జిల్లా మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన షాప్ యజమాని భోగి వంశీకృష్ణ జమ్మికుంట లోని ధనాల కొండయ్య కాంప్లెక్స్ నందు కళ్యాణ్ జ్యువెలరీ షాపు నడుపుకుంటూ జీవిస్తున్నాడని శుక్రవారం రాత్రి మూసివేసి ఇంటికి వెళ్లినాడని శనివారం ఉదయం 6 గంటలకు తన షాపు పక్కన వ్యక్తీ కిరణ్ అను అతడు తనకి ఫోన్ చేసి షాపు యొక్క షట్టర్ పగలగొట్టి ఉందని తెలుపగా వెళ్లి చూడగా షాప్ యొక్క షెటర్ పగలగొట్టి ఉండి షాపులోని రెండు తులాల బంగారం, రెండు కిలోల వెండి వస్తువులు దొంగిలించారని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## లంచం తీసుకుంటు పట్టుబడ్డ ఏఈ

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 12**



కాల్వ శ్రీరాంపూర్ ఓదెల రెండు మండలాలలో పంచాయతీరాజ్ ఏఈగా ఇన్చార్జిగా జగదీష్ విధులు నిర్వహిస్తున్నారు ఓదెల మండలంలోని జయమ్మ పల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కావేటి రాజు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో సుమారు 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేశాడు బిల్లులు కావాలని అడగగా ఏఈ జగదీష్ కాంట్రాక్టర్ రాజు వద్ద లక్ష రూపాయల డిమాండ్ చేశారు కాంట్రాక్టర్ 90 వేలు ఇస్తామని నమ్మ పలికారు శనివారం సుమారు నాలుగు గంటల సమయంలో పెట్రోల్ బంక్ వద్ద 90 కాంట్రాక్టర్ వద్ద తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు

## శ్రీరాంపూర్ మండల బిజెపి ఉపాధ్యక్షుడిగా పిల్లలమర్రి రాములు

**పలువురు బిజెపి నాయకు లు సన్మానం**




**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 12**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన పిల్లలమర్రి రాములు బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియామకం అయ్యారు ఈయనను పలువురు బిజెపి నాయకులు శనివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు సన్మానించిన వారిలో బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ నెంబర్ యు కుమార్ చిలువేరి సదయ్య నార్ల రాజయ్య గురుజాల గణపతి రెడ్డి పూర్ణ చంద్రయ్య తాటిపల్లె ప్రసాద్ వేముల రాజు తదితరులు ఉన్నారు

# రైస్ మిల్లులలో అంత చిక్కని
# సిఎంఆర్ ధాన్యం లెక్కలు

**అవినీతి అక్రమాలకు నిలయంగా మారుతున్న రైస్ మిల్లులు.**
**యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్న చర్యలేవి?**
**అధికారుల కనుసన్నల్లో నే సీఎంఆర్ మాయాజాలం.**
**తూతూ మంత్రంగా తనిఖీలు.**
**భారీగా ముడుపులు ముట్టుతున్నాయన్న ఆరోపణలు.**
**పర్యవేక్షణ లోపం. ప్రభుత్వానికి శాపం.**
**కాలుష్య కోరల్లోసుల్తానాబాద్ ప్రజలు**
**అన్ని రైస్ మిల్లులలో ఇదేతతంగమా?**
**విజిలెన్స్ ఎ న్ఫోర్స్మెంట్ తనిఖీల్లో బయటపడుతున్న భారీ కుంభకోణాలు**





**సుల్తానాబాద్, జులై12(ప్రజా జ్యోతి):** రైస్ మిల్లులకు నిలయంగా మారిన సుల్తానాబాద్ లో సీఎంఆర్ దాన్యం కుంభకోణాలు భారీ ఎత్తున జరుగుతున్నట్లు గురువారం జరిగిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్,తనిఖీల్లో బయల్పడడంతో కోట్ల రూపాయల ధాన్యం పక్కదారి పడుతుందన్న విమర్శలు జోరందుకున్నాయి. ప్రభుత్వం రైస్ మిల్లులకు కేటాయించిన దాన్యం,తిరిగి అప్పగించడంలో రైస్ మిల్లర్లు కక్కుర్తి పడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, కోట్లాది రూపాయలు అక్రమంగా ధనార్జన ధ్యేయంగా రైస్ మిల్ వ్యాపారులు, సంబంధిత అధికారులకు భారీగానే ముడుపులు ముడుపుతున్నా యన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇంత జరిగినా సంబంధిత అధికారులు తూ తూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. దీంతో సీఎంఆర్ దాన్యం ఇతర ప్రాంతాలకు తరలిస్తూ రైస్ మిల్లర్లు కోట్లాది రూపాయలను అక్రమంగా సంపాదిస్తూ, తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నాయి అనడంలో ఆశ్చర్యం లేదు. సుల్తానాబాద్ మండల గ్రామాల శివారు ప్రాంతాలలో దాదాపు నూట ఇరవై రైసు మిల్లులు ఉన్నాయి. అన్ని మిల్లులకు సీఎంఆర్ ధాన్యం కేటాయించడంతో, రైస్ మిల్లుల వ్యాపారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. గురు శుక్రవారాల్లో మండలంలోని కాట్నపల్లి శివారు లోని సాయి మహాలక్ష్మి రైస్ మిల్లుతోపాటు సౌభాగ్య లక్ష్మి రైస్ మిల్లులపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఓఎస్డి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలోని అధికారులు పక్కా సమాచారం మేరకు పక్క దారి పట్టుతున్న ఐదు లారీల అక్రమ ధాన్యాన్ని పట్టుకొని సంచలనం సృష్టించారు. ఐదు లారీల ధాన్యం విలువ దాదాపు 23 వేల కోట్ల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేయడంతో ఇంత భారీ కుంభకోణం జరుగుతున్న పర్యవేక్షించాల్సిన అధికారుల్లో చలనం లేకపోవడం అనుమానాలకు తావుఇస్తుంది. ఇకపోతే రెండు రైస్ మిల్లులే కాక మిగతా రైస్ మిల్లుల్లో కూడా ఇదే తతంగం నడుస్తుందా అన్న అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. సాయి మహాలక్ష్మి, సౌభాగ్య లక్ష్మి రైస్ మిల్లుల వ్యవహారానికి వస్తే గతంలో కూడా పెద్ద మొత్తంలో సీఎంఆర్ దాన్యం పక్కదారి పట్టిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత సివిల్ సప్లై అధికారులు, జిల్లా అధికారులు ఏమి చేస్తున్నారన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. తద్వారాప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుంది. కాగా రైస్ మిల్లులలో కొంతకాలంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో కూడా మిల్లర్లు నాన్పుడు ధోరణి అవలంబిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు కూడా తమ పలుకుబడిని ఉపయోగించుకొని పెద్ద మొత్తంలో సీఎంఆర్ ధాన్యాన్ని కూడగట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే సుల్తానాబాద్ మండలంలో ఉన్నటువంటి రోడ్డుకిరువైపులా రైస్ మిల్లులతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురైన పట్టించుకునే నాధుడే కరువాయ్యాడన్న ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు ప్రక్కన్నే ఉన్నటువంటి రైసు మిల్లుల ద్వారా వచ్చే ఊ క ప్రయాణికుల కళ్ళలో పడి రోడ్డు ప్రమాదాలు జరగడమే కాకుండా కళ్ళకు ప్రమాదం ఏర్పడే పరిస్థితులు ఉన్న కాలుష్య నివారణ అధికారులు పట్టించుకున్న పాపన్న పోలేదు. దీంతో నిత్యం ప్రయాణిస్తున్న వేలాదిమంది ద్విచక్ర వాహనదారులు పాదాచారులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం రోడ్డుకు కిలోమీటర్ దూరంలో ఉండాల్సిన రైస్ మిల్లుల నిర్మాణం రోడ్డు ప్రక్కనే జరగడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇకపోతే పూసాల శాస్త్రి నగర్ గ్రామాలకు చెందిన ప్రజలు రైస్ మిల్లుల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇండ్లలోకి వస్తున్న నల్లటి ఊ క బట్టలతోపాటు ఇండ్లన్నీ నల్లగా మారి తలుపులు వేసుకొని ఉండే దౌర్భాగ్య పరిస్థితి ఇక్కడ నెలకొంది. చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత కాలుష్య నివారణ అధికారులు మిల్లర్లు ఇచ్చే మామూళ్లకు తొ త్తులుగా మారి, చూచి చూడనట్లు వ్యవహరించడంతో ఈ తతంగం అంతా జరుగుతుంది. ఇకపోతే రైస్ మిల్లుల పరిసర ప్రాంతాలలో ఉండే వ్యవసాయ భూములు పంటలు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్న ది జగమెరిగిన సత్యం. రైస్ మిల్లుల నుండి దుర్వాసనతోవచ్చే కలుషిత నీరు, నిలువలు ఉండడంతో దుర్వాసనతో ప్రజలు వివిధ రోగాల బారిన పడే ప్రమాదం కూడా ఉంది. ఇంత జరిగినా రైస్ మిల్ వ్యాపారులు కానీ సంబంధిత అధికారులు కానీ పట్టించుకోకపోవడం తో చేసేది ఏం లేక దిక్కుతోచని స్థితిలో ప్రజలుకొట్టిమిట్టా డుతున్నారు. శాస్త్రి నగర్ ,పూసాల , కాట్నపల్లి, నరసయ్య పల్లి, బొంత కుంటపల్లి,గ్రామాలకు చెందిన ప్రజలు అస్తమా, శ్వాస కోస వ్యాధులతో బాధపడుతున్నారు. కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న రైస్ మిల్ వ్యాపారులు ప్రజల ప్రాణాలపై కనీస కనికరం లేకుండా నిర్లక్ష్య ధోరణితో ధనార్జన ధ్యేయంగా వ్యాపారం చేస్తున్న రైస్ మిల్లులపై సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యత

**డిఆర్డిఓ కాళిందిని**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూలై 12:** తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యత అని పెద్దపల్లి డిఆర్డిఓ కాలిందిని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలల్లో భాగంగా శనివారం డిఆర్డిఓ పెద్దపల్లి మండలం లోని పెద్దకల్వల గ్రామంలోనీ అంగన్వాడీ సెంటర్ ను విజిట్ చేసి అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు తీసుకోవా ల్సిన జాగ్రతల గురించి సభ్యులందరు హెల్త్ ఇన్సూరెన్స్ చేపించుకో వాలన్నారు.ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్య లు వస్తే హెల్త్ ఇన్సూరెన్స్ వాళ్ళ అందే ప్రయోజనాల వివరించారు, ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ సెంటర్లు అందించే పౌష్టికహార మరియు ఆరోగ్య సేవలను సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏపీయం అంగన్వాడీ టీచర్స్ సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తాం

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం మంగపేట్ గంగారం పందిళ్ళ గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు ముగ్గురు పోశారు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు పలు రకాల పనులను ప్రారంభించారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ సర్పంచ్ దొంకైన మొగిలి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెస్ అధికారుల నిర్లక్ష్యం

### 24మంది కూలీలకు తృటిలో తప్పిన ప్రమాదం

**కోనరావుపేట:జూలై. 12(ప్రజాజ్యోతి)** సెస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా 24 మంది వ్యవసాయ కూలీలకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. కోనరావుపేట మండలం కనగర్తిలో 24 మంది వ్యవసాయ కూలీలు వరినాట్లకు వెళ్లి ఇంటికి వస్తున్నారు. ఆటోలో ఎక్కి వస్తుండగా ట్రాక్టర్లు ఉన్న పైపు కిందికి ఉన్న విద్యుత్ మెయిన్ లైన్ లు తగలడంతో ఆటోలో ఉన్న 24 మందికి విద్యుత్ షాక్ తగిలింది. వీరిలో నలుగురికి కొంచెం ఎక్కువగా షాక్ తగిలింది. ఆటో డ్రైవర్ ఆటోను వేగంగా ముందుకు తీసుకెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. ఇదిలా ఉండగా కనగర్తి, మల్కపేట రహదారిలో విద్యుత్ తీగలు కిందికి ఉన్నాయని గత రెండేళ్లుగా ఏఈకి చెబుతూనే ఉన్నారు. అధికారులు విద్యుత్ తీగలను సరిచేయడంలో రెండేళ్లనుంచి నిర్లక్ష్యం చేస్తున్నారు. సెస్ అధికారుల నిర్లక్ష్యం కూలీల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

# ద గ్రావిటీ హైస్కూల్లో ఘనంగా బోనాల పండుగ




**జగిత్యాల టౌన్,జూలై 12, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ లో ద గ్రావిటీ హైస్కూల్లో ఆషాడ బోనాల పండుగ సందర్భంగా పాఠశాలలో బోనాల పండుగను చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనాల పండుగ గొప్పతనం ఏర్పాటు చేసే విధానం మొదలైన అంశాల గురించి వివరించారు బోనం వండి సమర్పించారు. తర్వాత పిల్లలందరూ అమ్మవారుగా దర్శనమిచ్చిన విధానం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ టి.లక్ష్మీ నారాయణ కరస్పాండెంట్ సంధ్యారాణి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం



**జగిత్యాల టౌన్,జూలై 12, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ%శీ% ప్రథమ సమావేశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ద్యావర సంజీవరాజు, మేన్నేని రవీందర్ రావు ల ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గం సమావేశం లో పలు తీర్మానాలు చేశారు. ఆసక్తి కలిగి అర్హులైన జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందేలా కార్యచరణ చేపట్టాలని తీర్మానించారు. త్వరలోనే నూతన జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, సభ్యత్వం పొందిన జర్నలిస్టులు అందరికీ గుర్తింపు కార్డులను అందేలా చర్యలు చేపట్టాలని కార్యవర్గం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు పిప్పరి శ్రీనివాస్,కాసం శ్రీనివాసరెడ్డి, రాగం రమేష్, ఉత్తెం మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి లు దూడ జీవన్, బి.అన్వేష్ ఎం.శ్రీనివాస్, అనంతుల కాంతారావు, నేషనల్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నల్లాల జైపాల్, రేణికుంట శ్రీనివాస్, ఎన్నం కిషన్ రెడ్డి, బలిజ రాజారెడ్డి, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, వేముల కృష్ణ, గుగ్గిళ్ళ సత్యనారాయణ, కొప్పుల శ్రీధర్, అట్ల నగేష్, చింత రోజా, ఎండి ఆజం, గోపాడి నరేందర్ రావు, కడలి మోహన్ రావు, ముల్కల రాజేశం, మాణిక్యం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి ఆలయంలో గోరింటాకు పండగ ఉత్సవాలు

**చొప్పదండి, జూలై 12 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాడం మాసమును పురస్కరించుకొని గోరింటాకు పండుగ నిర్వహించారు. గౌరీ పూజలు చేసి అమ్మవారికి గోరింటాకు సమర్పించి మహిళలు అందరూ తమ అరచేతులకు ధరించుకున్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి సభ్యుడు, ఉత్తమ గాయకుడు, చీకట్ల లచ్చయ్య, హనుమాన్ల రాజేశం, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టం చేసిన పనిని మంత్రి శ్రీధర్ బాబుపై రుద్దడం సిగ్గుచేటు

**పుట్ట మధు మంత్రి పై చేస్తున్న ఆరోపణలు అర్ధరహితము.**

**ముత్తారం జూలై ,12 (ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం మాట్లాడుతూ ఒక ప్రేమ జంట వ్యవహారానికి సంబంధించి పోలీసులు ఎంక్వయిరీ లో భాగంగా వెళ్లిన ఘటనలో బిఆర్ఎస్ నాయకులు పోలీసు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించి వాగ్వాదానికి దిగగా అట్టి వ్యక్తులను పోలీసు అధికారులు చట్టరీత్యా అరెస్టు చేయగా ఆ వ్యవహారాన్ని కూడా మంత్రి శ్రీధర్ బాబు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుపై రుద్దడం సిగ్గుచేటని అన్నారు. బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్న కాలంలో ఎందరో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్కరకు రాని కేసులు పెట్టి హింసించిన చరిత్ర కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి పుట్ట మధుది అని, ఎంతోమందిని క్రూరంగా హింసించి,భయభ్రాంతులకు గురిచేసి, సస్యశ్యామలంగా ఉన్న మంథని నియోజకవర్గంలో నీ అనుచరుడు బిఆర్ఎస్ కార్యకర్త పోలీసులతో ప్రవర్తించిన వీడియోలు మంథని ప్రజలందరూ చూసి చీదర అయినారని అన్నారు కేవలం ఉనికి కోసమే మంత్రిపై, మంత్రి కుటుంబంపై అర్ధరహిత ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకే మంథని ప్రజలకు నీ మేక వన్నె పులి వ్యవహారాలు తెలిసి నిన్ను వద్దనుకొని అభివృద్ధి కాంక్షించి మళ్లీ దుద్దిళ్ల కుటుంబానికి పట్టం కట్టిన చరిత్ర మంథని ప్రజలని,మంథని



నియోజక వర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, 24 గంటల్లో ఏ సమయంలో ఏ ఆపద వచ్చిన వెంటనే స్పందించి పరిష్కారం చేసే టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు గురించి మంథని ప్రజలందరికీ తెలుసన్నారు. మరో మారు దుద్దిళ్ల కుటుంబం పై ప్రజల్లో ఉనికి కోసం అర్థరహిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ముత్తారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ,మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ తదితరులు పాల్గొన్నారు..

# కొత్త వ్యక్తులు ఎవరు వచ్చిన వారి వివరాలు పోలీస్ వారికి తెలియజేయాలి

**ప్రతి 2 వీలర్ వాహనదారుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి.**

**వాహన తనిఖీలు నిర్వహించి 70 టూ వీలర్, 05 ఆటో**

**ఇతర వాహనాల పేపర్లు చెక్ చేసి సరియిన వాహన పత్రాలు లేని వారికీ జరిమానాలు**

**చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు**

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలు కు పంపిస్తాం : జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ), జూలై 12:**
రామగుండం సిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ సబ్ డివిజన్ లోని జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య విషయంలో డయాల్ 100 కాల్ కాని, స్థానిక పోలీసు వారికి సమస్య తెలిపినప్పుడు, సమాచారం అందించినప్పుడు జైపూర్ పోలీస్ వారు ఎలా ప్రతిస్పందిస్తున్నారని, భద్రత పరమైన విషయాలపై, పోలీసుల పనితీరుపై అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీట్స్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ప్రస్తుత పరిస్థితి, జీవన విధానం ను అడిగి తెలుసుకుని ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై నిఘా, నియంత్రణలో భాగంగా ఇందారం లోని అనుమానస్పద ప్రాంతాలను మరియు ఇండ్లను,ఇంటి పరిసరాలను నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు



నిర్వహించడం జరిగింది. వాహనాలను పరిశీలించారు. చట్ట ప్రకారం ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా జీవించే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. వారికీ సహాయ సహకారం అందిస్తాం వారికీ అండగా ఉంటాం అన్నారు. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలుకు పంపిస్తామని ఏసిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి , శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ , జైపూర్ ఎస్ఐ శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ లు, టీఎస్ఎస్పి పోలీస్ సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందకుంట లో వాహనాల తనిఖీ చేసిన ఎస్సై

**ఇల్లందకుంట,జూలై12( ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎస్సై క్రాంతికుమార్ ఆధ్వర్యంలో శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ... వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట,జూలై12( ప్రజాజ్యోతి ):** నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని హుజూరాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం ఇంటింటికీ మన కౌశిక్ అన్న కార్యక్రమం ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని, ఎవరికైనా సమస్య ఉంటే అది నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను అని ఎమ్మెల్యే తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు కొంత ఆర్థిక ఉపశమనం కలుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడైనా కష్టాల్లో ఉంటే, వెంటనే అండగా నిలుస్తాం. పార్టీ కార్యకర్తలు మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యులు కూడా మాకు సమానంగా ముఖ్యమైనవారే," అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన వొల్లల రవి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి తన పూర్తి మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణం జమ్మికుంట మండలంలో మాచనపల్లి, జగ్గయ్యపల్లి, అంకుశాపూర్, కోరపల్లి, బిజ్జిగిరి షరీఫ్, వావిలాల, నగురం, నాగారం ఇల్లందకుంట మండలంలో రాచపల్లి, టేకుర్తి, మల్లివానిపల్లి, మల్యాల, లక్ష్మాజీపల్లి, కనగర్తి, ఇల్లంతకుంట గ్రామములలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. జమ్మికుంట పట్టణంలో 6 లక్షల 20వేల విలువైన 19 చెక్కులు, జమ్మికుంట రూరల్ 2లక్షల77 వేల విలువైన 13 చెక్కులు,ఇల్లందకుంట మండలం 2లక్షల 31వేల విలువైన 13 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు,పింగిళి రమేష్ ,సత్యనారాయణ రావు మనోహర్ రావు ,పొనగంటి సంపత్ ,తోట లక్ష్మణ్ ,తిరుపతి రావు పర్లపల్లి రమేష్ ఇల్లందకుంట మండలంలో సరిగొమ్ముల వెంకటేష్ ,చుక్క రంజిత్ ,పోడేటి రామస్వామి కొమురెల్లి ,కుమార్ ,అశోక్ ,మొగిలి, దిలీప్ రెడ్డి ,రాజు ,మహేందర్ రాకేష్, ఐలయ్య ,రామ్ స్వరణ్ రెడ్డి జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు దిలీప్ ,భాస్కర్ ,రమేష్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# అభివృద్ధి చూసి ఓర్వలేకే కుట్రలు

**- ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్**

**- తిట్లతో పబ్బం గడుపుతున్న కోరుట్ల ఎమ్మెల్యే - దమ్ముంటే చర్చకు రండి అని సవాల్ విసిరిన జువ్వాడి**



**మల్లాపూర్ జూలై 12 ప్రజా జ్యోతి**
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తిట్లతోని పబ్బం గడుపుతున్నారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందల ఎకరాల భూములను పట్టాలు చేయించి అమ్ముకుని వందల కోట్లు కూడా పెట్టుకున్నారని ఆరోపించారు. వందల ఎకరాల భూములు కబ్జా చేసిన ఘనత బిఆర్ఎస్ నాయకులకు దక్కుతుందని, దీనిని నిరూపించడానికి ఎంత దూరమైనా రావడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను తిప్పి కొట్టడానికి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కేసీఆర్ ఆదేశాలతో తండ్రి,కొడుకులు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తూ, డబ్బులకు అమ్ముడుపోయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను తీసుకువచ్చి కుప్పిగంతులు వేయిస్తున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ లాగా ఏక చక్రాధిపత్యం కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్యట్లేదాని పూర్తిగా రాజ్యాంగబద్ధంగా నడుస్తుందని అన్నారు. పోలీసు ఉద్యోగం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తెలవదా దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని గద్దెక్కిన కేసీఆర్ దళితుడిని ఎందుకు ముఖ్యమంత్రిని చేయలేదో దమ్ముంటే ప్రశ్నించాలని సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేలకోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత కేసిఆర్కే దక్కుతుందని, వేల కోట్లు అప్పు చేసి ఫామ్ హౌస్ లో పడుకున్న మీ అధినేతని ప్రశ్నించి అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రశ్నించారు. కోరుట్ల నియోజకవర్గం ప్రజలకి ఉన్న ఏకైక కర్మాగారం చక్కర కర్మాకారాన్ని మూసివేసి వంద రోజుల్లో తెరిపించకపోతే ఉరివేసుకుంటానని మాటలు చెప్పి రెండోసారి గద్దెక్కారని రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నన్ని రోజులు మా పార్టీ నాయకులపై కార్యకర్తలపై కేసులు పెట్టించి రౌడీషీటర్లుగా ముద్ర వేసి అక్రమంగా జైలు పాలు చేశారని ఇక్కడున్న ఎమ్మెల్యే అతని తండ్రి మాటలు లేక ఎక్కడినుండో కిరాయికి మనుషుల్ని తీసుకువచ్చి ఇక్కడ మాట్లాడిస్తున్నారని అన్నారు.దమ్ముంటే చర్చకు రండి మేము పూర్తి ఆధారాలతో వస్తాం అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పాలత-నర్సయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపల్లి రాజాం, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిపి లు నల్ల రాజన్న, బద్దం నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీలు సతమ్మా-మల్లయ్య,బాపురెడ్డి,రైంచుల ఫోరం అధ్యక్షుడు గజ్జి గంగారెడ్డి,సిరిపురం రవీందర్, మాజీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాతకాల కిరణ్, బిసి సెల్ మండల అధ్యక్షుడు వర్ద సురేష్,కోటగిరి ఆనంద్,బండారి రమేష్,మాట్ల సోమయ్య,గాజుల రాజారెడ్డి,నడికుడ రాజేందర్, మహిపాల్ రెడ్డి,నిగరవి,బద్దం సుధాకర్, మొగిలిపేట రమేష్,జలపతి రెడ్డి,ఎడ్ల సురేష్,కొండ్లె రాజారెడ్డి,గొర్రెపల్లి రాజు, సంజీవ్,మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడ్డా మల్లికార్జున్ కు “తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం

**రంగస్థల పద్యనాటక కళారంగంలో విశిష్ట కళకు గౌరవం**

**టేకుమట్ల జూలై 12 ప్రజాజ్యోతి న్యూస్**



తెలుగు సాహిత్యం, నాటకరంగ అభివృద్ధికి అత్యున్నత స్థాయిలో కృషి చేసినప్రముఖులు అందుకునే తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం 2025 ను ఈ సంవత్సరంభూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రంగస్థల పద్యనాటక కళాకారుడు దొడ్డా మల్లికార్జున్అందుకున్నారు.తెలుగు వెలుగు సాహితీవేదికఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ దేశవ్యాప్తంగా వివిధ కళారంగాలలో విశేష కృషిచేసినసృజనశీలులను గుర్తించి,ఈ జాతీయ స్థాయి పురస్కారాన్ని అందజేస్తూవస్తోంది. దొడ్డా మల్లికార్జున్ పద్యనాటక రంగంలో చేస్తున్నకృషి అనిర్వచనీయమని, పద్యనాటకాలకు నూతనోత్తేజం కలిగించడంలోఆయన పాత్ర ప్రత్యేకమైనదని వేదిక నిర్వాహకులు తెలిపారు.అనేక పద్యనాటకాలను ప్రదర్శించడం, నటనలో గాఢతను కలిగించడం ద్వారా ఆయనఈ కళారంగాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లారు.పురస్కారం ప్రదానోత్సవం హైదరాబాద్లోఘనంగా నిర్వహించబడింది. సాహితీవేత్తలు, కళాకారులు,విశిష్ట అతిథులుపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ కు సన్మానపూర్వకంగా బహుమతి,జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈపురస్కారంతో పద్యనాట కకళారంగంలో మల్లికార్జున్ కృషికి మరింత గుర్తింపు లభించినట్లు వేదిక నిర్వాహకులు పేర్కొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్లు అందజేత

**వరంగల్ సిటీ, జూలై 12(ప్రజాజ్యోతి):**



పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు మహానగరపాలక సంస్థ అందించే పీపీఈ కిట్లు ఎంతోగానో దోహదపడతాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శనివారం డివిజన్లోని ఎస్సే గౌడ్ కళాభవన్ లో బల్దియా ఆధ్వర్యంలో ఇచ్చిన కిట్స్ ను డివిజన్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులందరికీ కార్పొరేటర్ మరుపల్ల రవి చేతుల మీదుగా అందజేశారు. నిత్యం కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టడం వలన అనేకమంది అనారోగ్యం పాలవుతున్నరని గ్రహించి మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తరచుగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి తగిన వైద్యం అందిస్తున్నారని అలాగే పారిశుద్ధ్య కార్మికులకు కిట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్య రక్షణ కోసం ఆరోగ్య నియమాలు పాటించాలని కోరినారు. కిట్స్ పంపిణీ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ ఎన్ శంకర్, బిల్ కలెక్టర్ పి రాజ్ కుమార్, జవాన్లు ఆదామ్, రమేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

**టేకుమట్ల జూలై 12 ప్రజాజ్యోతి న్యూస్**

హనుమకొండలో ఈ నెల16 న జరిగే బ్యాండ్ వాయిద్య కళాకారుల రాష్ట్ర సదస్సునువిజయవంతంచేయాలని మండల కేంద్రంలో శనివారం బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం టేకుమట్ల మండల అధ్యక్షులు పల్లెబోయిన సమ్మయ్య పోస్టర్లునుఆవిష్కరించారు.ఈ సందర్భంగా సమ్మయ్యమాట్లాడుతూమండలంలోని వివిధ గ్రామాల మాస్టర్లు, ప్రోపరేటర్లు, బ్యాండ్ కళాకారులు అధికసంఖ్యలో హాజరై ఈసదస్సు ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాండ్ వాయిద్య కళాకారులు మదార్ సాబ్,రాజ్ మహమ్మద్, మహేందర్,రజాక్, నరేష్,దుర్గయ్య, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

